# వరంగల్ వాయిస్
Evening Daily
www.warangalvoice.net
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 82 శనివారం | 23 సెప్టెంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5




## వేముల సత్యమూర్తికి కోటిరెడ్డి అవార్డు

శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

8లో..




# హ్యాట్రిక్ దిశగా చల్లా




## అభివృద్ధితో దూసుకుపోతున్న ఎమ్మెల్యే
## తిరుగులేని రాజకీయ శక్తిగా ధర్మారెడ్డి
## పరకాల ప్రజల తీర్పు ప్రత్యేకం..

పరకాల శాసనసభ నియోజకవర్గ స్థానాన్ని బీఆర్ఎస్ ప్రస్తుత ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి కేటాయించడం నియోజకవర్గ పార్టీ శ్రేణుల్లో ఆనందం నింపింది. 2014లో టీడీపీ తరపున గెలిచిన ధర్మారెడ్డి 2015లో నియోజకవర్గ అభివృద్ధి కోసమని బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అప్పటి నుంచి అభివృద్ధి కార్యక్రమాలతో నిత్యం ప్రజల్లో ఉండి మళ్లీ 2018లో గెలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు నడిపించారు. ప్రజలతో మమేకమవుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని సమర్థవంతంగా ప్రజలకు అందిస్తూ పార్టీని, కార్యకర్తలను కాపాడుకుంటూ తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదిగారు. ప్రజలకు అందుబాటులో ఉంటాడనే నమ్మకం, పనిచేసే నాయకుడిగా, పార్టీ అధిష్టానం దగ్గర ప్రత్యేక గుర్తింపు మూడోసారి పరకాల అభ్యర్థిగా చల్లాకు టికెట్ తెచ్చిపెట్టింది. నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చల్లాను అభివృద్ధి ప్రదాతగా చెప్పుకుంటారు. ముచ్చటగా మూడోసారి చల్లాను గెలిపించి, మంత్రిగా చూడాలని బీఆర్ఎస్ శ్రేణులు కోరుకుంటున్నారు. - వరంగల్ వాయిస్, నడికూడ

వివరాలు 2లో..

## బల్దియా అధికారులు, కార్పొరేటర్లు, కాంట్రాక్టర్లతో ఎమ్మెల్యే అరూరి రమేష్ సమీక్ష



8లో

## గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేసిన హైకోర్టు



8లో

పరీక్షను మళ్లీ నిర్వహించాలని టీఎస్‌పీఎస్సీకి ఆదేశం



8లో

## సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ఆరోపణలు చేస్తే చర్యలు తప్పవు

వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్



## అసెంబ్లీ ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే

తెలంగాణలో షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరుగుతాయని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ తెలిపారు. శనివారం బీఆర్ కే భవన్ మీడియా సెంటర్ ను ప్రారంభించిన అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలకు మరో రెండు, మూడు నెలల సమయం మాత్రమే ఉందన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పీస్ నిర్వహణ ఉంటుందన్నారు. అక్టోబర్ 3,4,5 తేదీల్లో కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రంలో పర్యటించనుందని ఆయన తెలిపారు. - వరంగల్ వాయిస్, హైదరాబాద్

## తెలంగాణలో మూడు రోజుల పాటు వర్షాలు

బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం



2లో

# హ్యాట్రిక్ దిశగా చల్లా

## అభివృద్ధితో దూసుకుపోతున్న ఎమ్మెల్యే

## తిరుగులేని రాజకీయ శక్తిగా ధర్మారెడ్డి

## పరకాల ప్రజల తీర్పు ప్రత్యేకం..



*పరకాల శాసనసభ నియోజకవర్గ స్థానాన్ని బీఆర్ఎస్ ప్రస్తుత ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి కేటాయించడం నియోజకవర్గ పార్టీ శ్రేణుల్లో ఆనందం నింపింది. 2014లో టీడీపీ తరఫున గెలిచిన ధర్మారెడ్డి 2015లో నియోజకవర్గ అభివృద్ధి కోసమని బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అప్పటి నుంచి అభివృద్ధి కార్యక్రమాలతో నిత్యం ప్రజల్లో ఉండి మళ్లీ 2018లో గెలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు నడిపించారు. ప్రజలతో మమేకమవుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని సమర్థవంతంగా ప్రజలకు అందిస్తూ పార్టీని, కార్యకర్తలను కాపాడుకుంటూ తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదిగారు. ప్రజలకు అందుబాటులో ఉంటాడనే నమ్మకం, పనిచేసే నాయకుడిగా, పార్టీ అధిష్ఠానం దగ్గర ప్రత్యేక గుర్తింపు మూడోసారి పరకాల అభ్యర్థిగా చల్లాకు టికెట్ తెచ్చిపెట్టింది. నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చల్లాను అభివృద్ధి ప్రదాతగా చెప్పుకుంటారు. ముచ్చటగా మూడోసారి చల్లాను గెలిపించి, మంత్రిగా చూడాలని బీఆర్ఎస్ శ్రేణులు కోరుకుంటున్నారు.*

**వరంగల్ వాయిస్, నడికూడ :** ఉమ్మడి రాష్ట్రంలో పరకాల నియోజకవర్గం ఒకప్పుడు అభివృద్ధికి దూరంగా ఉండేది. మౌలిక వసతులు, రవాణా వ్యవస్థ లేక ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడేవారు. స్వరాష్ట్రం సిద్ధించడం, చల్లా ధర్మారెడ్డి ఎమ్మెల్యేగా గెలువడంతో నియోజకవర్గ రూపురేఖలు పూర్తి గా మారిపోయాయి. ప్రణాళిక బద్ధంగా అభివృద్ధికి చల్లా కృషి చేశారు. నియోజక వర్గ స్థితిగతులను సీఎం కేసీఆర్ కు నేరుగా వివరించి ప్రత్యేక నిధులు మంజూరు చేయించారు. పరకాలలో రెవెన్యూ డివిజన్ ను ఏర్పాటు చేయించారు. నియోజకవర్గ కేంద్రంలోనే అభివృద్ధి కేంద్రీకృతం కాకుండా అన్ని మండలాల్లో సమాంతరంగా అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు.

### పరకాల ప్రజల తీర్పు ప్రత్యేకం..

పరకాల నియోజకవర్గంలో ప్రజల తీర్పు ప్రత్యేకమైనది. స్థానికంగా ప్రజలు అభివృద్ధికే పట్టం కడుతారని పలుమార్లు రుజువయ్యింది. ఇక్కడ ఇప్పటి వరకు 16సార్లు ఎన్నికలు జరిగితే ఇద్దరు మాత్రమే రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచారు. చల్లా రెండు పర్యాయాలు గెలవడంతో పాటు మూడో సారి పోటీలో నిలుస్తున్నారు. నియోజకవర్గంలో ప్రజల ఇబ్బందులు గుర్తించి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రెండు కొత్త మండలాలు ఏర్పాటు చేశారు. ప్రతి మండల కేంద్రానికి డబుల్ రోడ్లు ఉండేలా విస్తరించారు. వందల కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టారు. ఆత్మకూరు, గీసుకొండలో జూనియర్ కళాశాలకు నూతన భవనాలను నిర్మించారు. పరకాలలో నూతన మున్సిపాలిటీభవనం, ఆర్డీవో కార్యాలయం, మూడు మండలాల్లో కొత్త తహసీల్ కార్యాలయాలు ఏర్పాటు చేశారు. వంద పడకల దవాఖాన నిర్మాణం వేగంగా సాగుతోంది. మూసివేతకు సిద్ధంగా ఉన్న డిగ్రీ కళాశాలలో దోస్త్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి, విద్యార్థుల సంఖ్యను పెంచుతున్నారు. పాలిటెక్నిక్ కళాశాలకు శాశ్వత భవనాన్ని నిర్మించుకొని అందులో ప్రత్యేక హాస్టల్ సదుపాయం కల్పించారు. దీంతో పాటు నియోజకవర్గానికి ఐదు సంక్షేమ గురుకులాలను తీసుకొచ్చారు. గీసుకొండ మండలంలో నిర్మించిన కొనాయిమాకుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుతో మండలంలోని 18 వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది. సంగెం మండలం బొల్లికుంట వద్ద జాతీయ రహదారి మీద దేవాదుల కాలువపై కట్టిన బ్రిడ్జి, పూర్తి చేసిన కాలువ నిర్మాణంతో మండలంలో 38,500 ఎకరాలకు అదనంగా సాగునీరు అందిస్తున్నారు. గంగదేవిపల్లి, మరియాపురం లాంటి గ్రామాలు జాతీయ స్థాయిలో ప్రతిభ చూపి పలు అవార్డులు గెలుచుకున్నాయి. ఉమ్మడి రాష్ట్రానికే తలమానికంగా ఉన్న ఆజాంజాహి మిల్లు అప్పటి పాలకుల నిర్లక్ష్యంతో కనుమరుగైంది. దీంతో తెలంగాణ రాష్ట్రంలో ఒక భారీ పరిశ్రమను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో నియోజకవర్గంలోని సంగెం, గీసుకొండ మండలాల పరిధిలో 1350 ఎకరాల్లో కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కును సీఎం కేసీఆర్ ఏర్పాటు చేశారు. ఇది పూర్తయితే ప్రత్యక్షంగా, పరోక్షంగా 2 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఇందులో 80శాతం వరకు స్థానికులకే ఉపాధి ఉంటుంది. తాను చేసిన అభివృద్ధి, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలే తనకు మూడోసారి ముచ్చటగా విజయాన్ని అందిస్తాయని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారు.

### కాంగ్రెస్‌లో వర్గపోరు కలిసి వచ్చేనా..

పరకాల కాంగ్రెస్ పార్టీలోని నాయకుల వర్గ పోరు స్థానిక ఎమ్మెల్యేకు కలిసొచ్చేలా కనిపిస్తోంది. కార్యకర్తలకు దిశానిర్దేశం చేయాల్సిన వేదికలు నాయకుల బలప్రదర్శనలకు వేదికలవడంతో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సంక్షేమ పథకాలను, అభివృద్ధి ఫలాలను ప్రజల వద్దకే నేరుగా తీసుకెళుతూ నిత్యం ప్రజల్లో ఉంటున్నారు. గ్రామస్థాయిలో బలమైన సంస్థాగత నిర్మాణం కలిగి ఉండి, పార్టీ మేనిఫెస్టో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన సమయంలో నాయకుల మధ్య అంతర్గత పోరు బీఆర్ఎస్ బలం పెంచుతోంది.

### ప్రజా నాయకుడు చల్లా..
**– ఊర రవీందర్ రావు, సర్పంచ్ నడికూడ**



నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు చల్లాధర్మారెడ్డి అని స్థానిక నాయకులు అంటున్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలోని వివిధ వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. ముఖ్యంగా నడికూడ మండల కేంద్రంలో సుమారు రూ.ఐదు కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ధర్మారం పులిగిల్ల డబుల్ రోడ్డు రూ.30లక్షలు, గ్రామంలోని అంతర్గత సీసీ రోడ్లు నిర్మాణం, రూ.10 లక్షల నిధులతో వైకుంఠధామం, గ్రామంలో పల్లె ప్రకృతివనం, రైతు వేదిక, క్రీడా ప్రాంగణం, నూతన గ్రామపంచాయతీ భవనం, మహిళా సంఘ భవన నిర్మాణం, మన ఊరు మనబడి కింద పాఠశాల అభివృద్ధి తదితర అభివృద్ధి కార్యక్రమాల కోసం కృషి చేశారు . వచ్చే ఎన్నికలలో అధిక మెజారిటీతో గెలిపించి ధర్మారెడ్డిని మంత్రిగా చూడాలన్నదే మా కోరిక.

### లక్ష మెజార్టీ సాధిస్తాం..
**– పర్నేం తిరుపతి రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు**



నిరంతరం పార్టీ కార్యకర్తల అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తి చల్లా ధర్మారెడ్డి. కార్యకర్తలకు ఏ అవసరం వచ్చిన అర్ధరాత్రి అయినా సరే వాళ్ల సమస్యలను పరిష్కరిస్తారు. పార్టీలోని కార్యకర్తలు, నాయకులు అందరం కలిసి జరగబోయే ఎన్నికల్లో చల్లా ధర్మారెడ్డికి లక్ష మెజారిటీ తీసుకురావడం కోసం కృషి చేస్తాం.

# నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెట్టిస్తా

## కిసాన్ పరివార్ అధినేత నునావత్ భూపాల్ నాయక్



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** నిర్లక్ష్యానికి గురవుతున్న డోర్నకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాట పట్టించటమే తన లక్ష్యమని కిసాన్ పరివార్ అధినేత నునావత్ భూపాల్ నాయక్ అన్నారు. శనివారం నియోజకవర్గంలోని మరిపెడ మండల కేంద్రంలో జరిగిన జర్నలిస్ట్ లతో ఆలాయి, బలాయి కార్యక్రమంలో పాల్గొన్ని మాట్లాడారు. చదువుకున్నయువతకు ఉపాధి అవకాశాలు, హైవేలు ఉన్నపట్టికి పరిశ్రమలు లేవన్నారు. దశాబ్ధాలుగా మోదుబారి నాయకులు ఉన్నా అభివృద్ధి లేదన్నారు. ప్రజలకు సమాచారం చేరవేసేందుకే అలాయి బలాయి ఏర్పాటు చేశామన్నారు. 200మంది యువకులకు ఉపాధి అవకాశం కల్పించేందుకు సాఫ్ట్ వేర్ కంపెనీ, జూనియర్, డిగ్రి కళాశాల, రైతుల కోసం పామాయిల్ ప్లాంట్, ప్రతి మండలంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ప్రజా ఆరోగ్య కేంద్రాల తన సంస్థ కిసార్ పరివార్ ద్వారా స్థాపిస్తామని తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గంలో తన సంస్ద ఆధ్వర్యంలో ఇక్కడ కార్యక్రమాలు చేపట్టిన తర్వాత ఇక్కడి పరిస్థితులు చూసి నిరాధారణకు గురైన నియోజకవర్గాని అభివృద్ధి బాట పట్టించాలనే కాంక్షతో ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించారు. మరో వారం రోజుల్లో సాఫ్ట్ వేర్ కంపెనీకి శంకుస్థాసన చేస్తామన్నారు. ఆయితే కాంగ్రెస్ పార్టీ తరపున టికెట్ అశిస్తున్నానని, టికెట్ రాకుంటే తదుపరి కార్యాచరణ తెలుపుతామన్నారు. అంతే కానీ ఆధికార పార్టీ నాయకులతో తనకు ఎటువంటి సంబంధాలు లేవన్నారు. ప్రతి మండలం ఇద్దరు ఇంచార్జీల నియామకం జరిపామని, ప్రతి ఇంచార్జి 50మంది ఓటర్లను తీసుకురావాలని సూచించారు. రాజకీయ నాయకులు ఎటువంటి భయాలకు గురికాకుండా తమతో కలిసి రావాలని కోరారు. కార్యక్రమంలో డీవై గిరి, రంగన్న గౌడ్, శివశంకర్, బీమా నాయక్, సురేష్, ఏడెలి వెంకన్న, విష్ణు, మంద ప్రకాష్, కొప్పుల సత్యనారాయణ పాల్గొన్నారు.

# తెలంగాణలో మూడు రోజుల పాటు వర్షాలు



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** తెలంగాణలో ఈ వానకాలం 15 శాతం అధిక వర్షపా తం నమోదైనట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం కారణంగా శనివారం నుంచి రాష్ట్రం లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు పేర్కొన్నది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సహా 16 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీచేసింది. ఈ నెల 25 నుం చి నైరుతి రుతుపవనాలు తిరోగమనం చెందుతాయని, రాజస్థాన్ నుంచి వెనుతిరుగుతాయని వెల్లడించింది. ఈ ప్రభావంతో డిసెంబర్ వరకూ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని ఐఎండీ శాస్త్రవేత్త శ్రావణి తెలిపారు. అల్పపీడనం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా రాబోయే మూడు రోజులపాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. శుక్రవారం సాయంత్రం నుంచి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉన్నదని తెలిపింది. శని, ఆదివారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురుస్తాయని పేర్కొన్నది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నదని వెల్లడించింది. గురువారం రాత్రి నుంచి కురిసిన వర్షాలకు పలు ప్రాంతాలు తడిసిముద్దయ్యాయి. గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు ఉమ్మడి వరంగల్, మెదక్ జిల్లాల్లో వాన దంచికొట్టింది. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో అత్యధికంగా 141 మిల్లిమీటర్ల వర్షపాతం నమోదైంది. వర్షాలకు హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో అకస్మాత్తుగా గోడకూలి మోరె పెద్దసాంబయ్య, సారక్క, జోగమ్మ మృతిచెందారు.

## డాక్టర్ దుర్గం రవికి ఘన సన్మానం



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ నగరంలోని కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాముడు డాక్టర్ దుర్గం రవిని ఘనంగా సన్మానించారు. ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడిగా చేరినప్పటి నుంచి దాతల, స్వచ్ఛంధ సంస్థలు సహకారంతో పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేసినందుకు స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు శాలువా కప్పి సన్మానించారు. పదో తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచడం, పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి స్కూల్ అభివృద్ధికి దుర్గం రవి పాటుపడుతున్నారు. ఎన్ సీసీ ఆఫీసర్ గా పనిచేస్తూ ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారు.

## సర్పంచ్ అభివృద్ధి కోసం పని చేయాలి

### బీజేపీ నేత జడ సతీష్



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** మండలంలోని కట్ర్యాల గ్రామంలో పరిశుభ్రత పేరుతోనే గ్రామంలో ఉన్న నిధులను ప్రతినెల బిల్లులు పెట్టుకొని తీసుకుంటున్నారు కానీ, సైడు కాలువ, డ్రైనేజ్ శుభ్రం చేయడం లేదని రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు జడ సతీష్ మండిపడ్డారు. గ్రామ అధికారులు, బీఆర్ ఎస్ నాయకులకు వత్తాసు పలకడానికి తప్ప, గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం లేదన్నారు. గ్రామ సర్పంచ్ స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పట్టించుకున్న దాఖలాలు లేవని దుయ్యబట్టారు. స్థానిక ఎమ్మెల్యే దగ్గర మంచి మార్కులు కొట్టేయడానికి మాత్రమే సర్పంచ్ కొందరు బీఆర్ఎస్ కార్యకర్తలను మళ్లీ కండువాలు కప్పి పార్టీలో చేర్చుకొని వాపును బలుపుగా చూపెట్టుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. సర్పంచ్ ఇప్పటికైనా మారి గ్రామాభివృద్ధి కోసం పనిచేయాలని సతీష్ డిమాండ్ చేశారు.

## చల్లా సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



**వరంగల్ వాయిస్, పరకాల :** బీఆర్ఎస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతుంది. పరకాల పట్టణానికి చెందిన వైఎస్సార్ టీపీ శ్రేణులు ఆ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో పాటు నియోజకవర్గంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఆయనకు అండగా నిలవాలని బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. నియోజకవర్గ అభివృద్ధి, ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి అండగా నిలిచి ఆయన గెలుపుకోసం తమవంతు సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. పార్టీలో చేరిన వారిలో మహిళా జిల్లా అధ్యక్షురాలు ఏకు కృష్ణవేణి, మహిళా మండల అధ్యక్షురాలు సీహెచ్.లావణ్య, ఆటో యూనియన్ అధ్యక్షులు జూపాక ప్రశాంత్ , మండల యూత్ అధ్యక్షుడు గూడెపు రాజకుమార్ లతో పాటు పలువురు చేరారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను, నాయకులు జిన్నా రామకృష్ణ రెడ్డి, బోట్ల నరేష్, ఏకు కార్తిక్, జన్నారపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఆధార్‌తోనే ఎరువులు అందజేయాలి



### జిల్లా కలెక్టర్ కె.శశాంక

**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక శనివారం పలు ఎరువులు, పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేశారు. తొర్రూరు పట్టణ శివారులోని అన్నదాత ఆగ్రోస్ ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి నాణ్యత ప్రమాణాలను, రైతులకు అందజేస్తున్న పద్ధతులను, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ బిల్లు లేకుండా రైతులకు ఎరువులు కానీ, పురుగు మందులు కాని అమ్మరాదని తెలిపారు. అదే విధంగా రైతులు ఆధార్ విధిగా తీసుకుని వచ్చిన వాళ్లకే మందులు ఇవ్వాలని తెలిపారు. దుకాణంలో మందుల వివరాలను నోటీసు బోర్డుపై ఉంచాలన్నారు.

జిల్లాలో రైతులకు సరిపడ యూరియా ఎరువులు కలవని రైతుల ఆందోళన చెందవద్దని కలెక్టర్ తెలిపారు. రైతులకు నాణ్యమైన ఎరువులను అందించాలని సంబంధిత డీలర్లకు, షాప్ యజమానులకు తగు సూచన సలహాలను చేయడంతో పాటు ఆధార్‌తోనే రైతులకు ఎరువులను అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్, తొర్రూరు వ్యవసాయ విస్తరణ అధికారి రవితేజ, రైతులు పాల్గొన్నారు.

## మంత్రి సత్యవతిని కలిసిన కేవీకే వీసీ



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మల్యాల గ్రామంలోని కృషి విజ్ఞాన్ కేంద్రం (కేవీకే)కి అనుబంధంగా హార్టికల్చర్ డిగ్రీ కళాశాలకు వైస్ ఛాన్సలర్ గా నూతనంగా నియామకమైన వీసి నీరజ శనివారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని రాష్ట్ర గిరిజన,స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రిసత్యవతి రాథోడ్ ను మర్యాదపూర్వక కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వీసీ నీరజకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత జిల్లాగా పేరొందిన మానుకోట జిల్లాలో ఉద్యాన డిగ్రీ కళాశాల ఏర్పాటుతో వ్యవసాయం, అనుబంధ రంగ సంస్థలు అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. గిరిజన రైతాంగానికి బాసటగా నిలుస్తోందని సంతోషం వ్యక్తం చేశారు. మారుమూల ప్రాంతాల విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించడంతోపాటు గిరిజనులు అధికంగా ఉండే మహబూబాబాద్ జిల్లాను మరింత అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో కీలక సంస్థలను సీఎం కేసీఆర్ మంజూరు చేశారని పేర్కొన్నారు. విద్యార్థుల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అన్నదానంలో సీఐ శ్రీనివాస్



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని 20వ డివిజన్ లో కాశిబుగ్గ ప్రియదర్శిని సహాయ సహకార పరపతి సంఘం, పద్మనగర్, వినాయక చవితి నవరాత్రులు సందర్భంగా శనివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నాలుగు క్వింటాళ్ల రైస్ తో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంతజార్ గంజ్ సీఐ శ్రీనివాస్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రియదర్శిని సంఘ అధ్యక్షుడు క్యాతం రవీందర్, ప్రధాన కార్యదర్శి వంగరి రాంప్రసాద్, కోశాధికారి క్యాతం శ్రీనివాస్ , ఉపాధ్యక్షులు చిలగాని శ్రీనివాస్, సహాయ కోశాధికారి బొప్పరాతి కృష్ణంరాజు, ఆర్గనైజర్ సామల రాజు, గుర్రపు లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు రంగు నరేందర్, కోరుట్ల శ్రీనివాస్, క్యాతం రంజిత్, బొడ్డు సదానందం, చిలువేరు పవన్ కళ్యాణ్, సంఘ సభ్యులు పాల్గొని ఈ అన్నదాన కార్యక్రమానికి విజయవంతం చేశారు.

# మహిళా బిల్లు ఆమోదంపై హర్షం

### మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంట్ ఉభయ సభలు బిల్లు ఆమోదం పొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ శనివారం బీజేపీ మహిళా మోర్చా తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మహిళా మోర్చా తొర్రూరు అర్బన్ మండల అధ్యక్షురాలు పల్లె రజిత మాట్లాడుతూ గత డెబ్బై ఏళ్లుగా మహిళా బిల్లు విషయంలో నాన్చివేత ధోరణి అవలంభించి గత ప్రభుత్వాలు మహిళా లోకాన్ని మోసం చేశాయని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో నేడు మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టడం ఉభయ సభలు భారీ మెజారిటీతో ఆమోదించడం మహిళా లోకానికి మోడీ ఇచ్చిన కానుకగా అభివర్ణించారు. నరేంద్ర మోడీ తోనే మహిళా సాధికారత సాధ్యమని తెలిపారు. మహిళా బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలే నేడు గప్పాలు కొట్టుకోవడం సిగ్గు చేటని, తక్షణమే ఆ పార్టీలు మహిళా లోకానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మహిళా బిల్లు భారత రాజకీయ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినదని కొనియాడారు. భారత మహిళా లోకం యావత్తూ ఇంతటి గొప్ప కార్యాన్ని దిగ్విజయంగా పూర్తి చేసి మహిళలు అన్ని రంగాల్లో ముందుండే విధంగా కృషి చేసిన ప్రధాని నరేంద్ర మోడీకి అండగా నిలిచి మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, రజియా, రామతార, ఉమ, యశోద, అంజమ్మ, యమున, సరస్వతి, కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకంలో అనర్హులను తొలగించాలి

## బీజేపీ మండల అధ్యక్షుడు ప్రభాకర్



**వరంగల్ వాయిస్, మల్హర్ :** గృహలక్ష్మి పథకంలో అనర్హులను గుర్తించి వెంటనే తొలగించి అర్హులైన వారికి న్యాయం చేయాలని బీజేపీ మల్హర్ రావు మండల అధ్యక్షుడు ముడితనపెల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన తాడిచర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీఓ విక్రమ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో మండల కేంద్రమైన తాడిచెర్లతో పాటు ఆయా గ్రామాల్లో కొందరు బీఆర్ఎస్ నాయకులు చేతివాటం ప్రదర్శించి అనర్హులకే పథకాలు కట్టబెడుతున్నారని ఆరోపించారు. అధికారులు క్షేత్రస్థాయిలో లబ్దిదారులను గుర్తించి చేయవలసిన ప్రక్రియను బీఆర్ఎస్ నాయకులే అధికారాన్ని అడ్డం పెట్టుకొని తమ బంధువులకు, తమ కుటుంబ సభ్యులకు మాత్రమే ప్రోసిడింగ్లు ఇప్పించుకుంటూ పథకాలు పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. మండల అధికారులు అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకుల చేతుల్లో కీలు బొమ్మలుగా మారి సొంత ఇల్లు లేని నిరుపేదలకు తీవ్ర అన్యాయం చేస్తూ ఇండ్లు, బిల్డింగ్స్ ఉన్న వారిని అర్హులుగా ప్రకటించారని మండిపడ్డారు. వెంటనే గృహలక్ష్మీ జాబితాలో అనర్హుల పేర్లు తొలిగించి అర్హులైన పేద వారికి న్యాయం చేయాలని, లేకుంటే రాబోయే రోజుల్లో ప్రజలే గుణపాఠం చెప్పడం తథ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు రాగం సతీష్ యాదవ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ నిషాన్ పాష, మండల కార్యదర్శి ఊట్నూరి శ్రావణ్, తాడిచర్ల గ్రామస్తులు మేనం సంతోష్, సురేష్, మోత్కూరి రాజమల్లు, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాల జిల్లా సాధించడమే లక్ష్యం



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల పట్టణాన్ని అమరవీరుల జిల్లాగా ప్రకటించాలని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి డిమాండ్ చేశారు. పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి పరకాల అమరధామంలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో అమర జిల్లా సాధన కోసం సమావేశం ఏర్పాటు చేసి జిల్లా సాధించేందుకు జైలు శిక్ష అనుభవించిన సరే జిల్లా సాధిస్తామని డిమాండ్ చేశారు. జిల్లా రాకుంటే కంఠాత్మకూర్ మాటు దగ్గర, గోవిందపూర్ స్టేజ్ దగ్గర ఎమ్మెల్యే చల్లా జిల్లా సాధించకుంటే రావద్దని హెచ్చరిక బోర్డులు పెడతామని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరకాల ప్రజల కోసం బీజేపీ ఉందని, ఉద్యమం చేసి జిల్లాను సాధిస్తామని అన్నారు.

# నిరుద్యోగుల జీవితాలను రోడ్డుకిడ్చిన ప్రభుత్వం

## ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం పేపర్ లీకులతో, పరీక్షల రద్దులతో మొదటి స్థానంలో నిలిచిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని, గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రెండోసారి రద్దు కావడం ప్రభుత్వం నిర్లక్ష్య పూరిత వైఖరి అని ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్ మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1, ఇతర ప్రశ్నాపత్రాలను అమ్ముకోవడానికి ప్రయత్నించి లక్షలాదిమంది నిరుద్యోగుల జీవితాలను రోడ్డున పడేసిన రాష్ట్ర ప్రభుత్వం పైన చేసిన అనేక ఉద్యమాల కారణంగా పరీక్షలను రద్దుచేసి నిర్వహించిన రీ ఎగ్జామ్ లో కూడా సరైనటువంటి చర్యలు పాటించకుండా ఇష్టానుసారంగా గ్రూప్ -1ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించి రెండోసారి కూడా పరీక్ష రద్దుకి కారణమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండోసారి నిర్వహించిన గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణలో బయోమెట్రిక్ వివరాలు , హాల్ టికెట్ నెంబర్ లేకుండా ఓఎంఆర్ షీట్ ఇచ్చి అసైంటిఫిక్ గా పరీక్ష నిర్వహించడం కారణంగా పలువురు అభ్యర్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో రెండోసారి గ్రూప్-1 పరీక్ష రద్దు చేయడం జరిగింది. ఈ ప్రభుత్వానికి ఉద్యోగాలు భర్తీ చేయాలనే ఉద్దేశం లేదని, ఎలక్షన్లు దగ్గరకొస్తున్నాయనే కారణంతో ఓటు బ్యాంకు కోసం అడప, తడప నోటిఫికేషన్లు ఇస్తూ పేపర్ లీకేజీలతో కుట్రపూరితంగా నిరుద్యోగుల జీవితాలను రోడ్డుకి ఇడుస్తున్నారని మండిపడ్డారు. వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి దీని పట్ల స్పందించి తప్పిదాలు ఉన్నాయని గ్రూప్-1 పరీక్షలు ఏ విధంగా అయితే రద్దు చేశారో, ఆ తప్పిదాలకు కారణమైనటువంటి టీఎస్పీఎస్సీని రద్దుచేసి చేసి చైర్మన్, సెక్రటరీ, రాష్ట్ర ముఖ్యమంత్రి బహిర్గతంగా క్షమాపణ చెప్పాలన్నారు. వెంటనే ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వం 142జీఓను రద్దు చేయాలి

## జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు ఆకుల రాజేందర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లా టీఎన్జీఓస్ యూనియన్ అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నాయకులు వైద్య, ఆరోగ్య శాఖకు సంబంధించిన 142హేతుబద్దీకరణ జీవోను వెంటనే రద్దు చేయాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ యాకూబ్ పాషకు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రాన్ని ప్రభుత్వానికి పంపించవలసిందిగా వారిని కోరారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న సిబ్బందిని హేతుబద్ధీకరణ చేయుటకు ప్రభుత్వం విడుదల చేసిన జీఓ 142 ఉద్యోగులకు తీవ్రమైన ఆందోళన కలిగిస్తున్నదని పేర్కొన్నారు. ఇప్పటికే తీవ్రమైన పని ఒత్తిడితో పని చేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిని ఆశాస్త్రీయమైన పద్ధతిలో, ఉద్యోగ సంఘాలతో ఎలాంటి చర్చలు జరపకుండా హేతుబద్ధీకరణ చేయడం వల్ల ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని వారు అన్నారు. కాబట్టి ఉద్యోగులను ఆందోళనకు గురి చేస్తున్న 142జీఓను వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టీఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘం అధ్యక్షుడు మామిల్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ల నాయకత్వంలో 142జీవో రద్దు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి జీవో రద్దుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు గజ్జెల రామ్ కిషన్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కేంద్ర సంఘ నాయకులు శ్యాంసుందర్, కత్తి రమేష్, వెంకటేశ్వర్లు, మోయిజ్‌లతో పాటు జిల్లా ఉద్యోగ సంఘాల నేతలు సదానందం, రియాజ్, భగవాన్ రెడ్డి, మాధవ రెడ్డి, రవీందర్ రెడ్డి, మల్లారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, వేణుగోపాల్, దుర్గారావు, ప్రసాద్, వెంకటస్వామి, శ్రీనివాస్ పాల్గొని 142జీవోను వెంటనే రద్దుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్సీ కవితను కలిసిన ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంటులో బిల్లు పాస్ కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ కవితను ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, ఎంపీ, జిల్లా అధ్యక్షురాలు మలోత్ కవిత కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలంటూ, ఇందుకు సంబంధించి తెలంగాణ అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని గుర్తు చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఎమ్మెల్సీ కవిత ఆందోళన చేసిన విషయం గుర్తుచేశారు. యావత్ తెలంగాణ రాష్ట్ర మహిళ సోదరీమణులంతా హర్షించదగ్గ విషయమని కొనియాడారు

# తాడిచెర్లలో మహిళల కుంకుమ పూజలు



**వరంగల్ వాయిస్, మల్హర్ :** వినాయక చవితి నవరాత్రి వేడుకలలో భాగంగా శనివారం మండలంలోని తాడిచెర్లలో ఫ్రెండ్స్ గజానన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సంతోష్, ఫ్రెండ్స్ గజానన మండలి సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# ముల్కనూరు సొసైటీ సందర్శన



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** నాబార్డు సహకారంతో స్పందన సర్వీసెస్ ద్వారా ఏరువాక రైతు ఉత్పత్తిదారుల సంఘం, జఫర్ గఢ్ రైతు ఉత్పత్తిదారుల సంఘం సంఘాలలో ఉన్న డైరెక్టర్లను, మెంబర్స్ ను మొత్తం 25మంది రైతులతో ఎక్స్పోజర్ విజిట్ కోసం శనివారం ముల్కనూరు సొసైటీ అంకాపూర్ గ్రామం, ఇంద్రవెల్లి రైతు ఉత్పత్తిదారుల సంఘం సందర్శించారు. స్పందన సర్వీసెస్ సొసైటీ కార్యదర్శి చొప్పరి సోమయ్య బస్సును జెండా ఊపి ప్రారంభించారు. రైతులందరూ అక్కడ ఉన్న జ్ఞానాన్ని తెలుసుకొని వచ్చి తమ పొలంలో ఉపయోగించి ఎక్కువ దిగుబడి వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన 25 మంది రైతులు పాల్గొన్నారు.

# సర్పంచ్ శ్రీపతిబాపుకు సన్మానం



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు సాధించిన తొలిసారిగా సర్పంచ్ శ్రీపతిబాపు, ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్ ను బీఆర్ఎస్ సీనియర్ మండల మహిళా నేత అన్నమనేనీ అరుణ -దేవేందర్ దంపతులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇరువురిని సంప్రదాయబద్ధంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మసూద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ సర్పంచ్



**వరంగల్ వాయిస్, దేవరుప్పుల :** మండలం లక్ష్మణ్ తండా గ్రామ సర్పంచ్, భూక్య వీరేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, పెద్ది కృష్ణమూర్తి గౌడ్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుల భూక్య సర్జన్ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సర్పంచ్ తో పాటు వార్డు మెంబర్ భూక్య సుందర్ నాయక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, భూక్య మల్లేష్ నాయక్, యూత్ నాయకుడు, భూక్య అనిల్ నాయక్, కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

# పకడ్బందీగా గణేష్ నిమజ్జన ఏర్పాట్లు

## మున్సిపల్ కమిషనర్ సరస్వతి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పకడ్బందీగా గణేష్ నిమర్జనం ఏర్పాట్లు చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ సరస్వతి అన్నారు. శనివారం నిమజ్జనం ఏర్పాట్లను ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం ఏర్పాట్లకు అన్ని పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శోభాయాత్ర జరిగే రహదారులలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. శోభాయాత్ర మార్గంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం చేపడతామని, చెరువులో గుంతలను డోజర్ సాయంతో లెవెల్ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో టీఎల్ఎఫ్ మీటింగ్ లో మాట్లాడుతూ ప్లాస్టిక్ నియంత్రణకు బర్తన్ బ్యాంకులు (స్టీల్ ప్లేట్స్) వినియోగించాలని స్వయం సహాయక సంఘాలకు జీవనోపాధి కల్పించడంతోపాటు ప్లాస్టిక్ నిషేధించడంలో భాగంగా 16వార్డులకు నాలుగు వార్డులలో బర్తన్ బ్యాంకులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రైవేట్ ఫంక్షన్లు, సామాజిక మతపరమైన కార్యక్రమాల ద్వారా సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకుండా ఈ బ్యాంకు ద్వారా స్టెయిన్లెస్ స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, గిన్నెలు, స్పూన్లు వాడాలన్నారు. లీఫ్ ప్లేట్స్ పేపర్ గ్లాసెస్, జ్యూట్ బ్యాగ్స్ తయారు చేయాలని సూచించారు. ఇలా చేయడం వలన 100శాతం ప్లాస్టిక్ నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది టీఎల్ఎఫ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరినీ మోసం చేస్తున్న ఎమ్మెల్యే చల్లా

## బీజేపీ నేత శ్రీరామ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, దామెర :** మరోసారి తెలంగాణ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే ప్రజలందరినీ మోసం చేయడానికి కంకణం కట్టుకున్నారని దామెర మండల అధ్యక్షుడు దామర సర్పంచ్ శ్రీరామ్ రెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన అయిపోయి పది సంవత్సరాలు అవుతున్నా ఇంకా ప్రజలకు ఒక డబల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వకుండా, సొంత ఇంటి స్థలం ఉంటే ఐదు లక్షల ఇస్తామని చెప్పి మాట మార్చి ఇప్పుడు గృహలక్ష్మి అని పేరు పెట్టి మూడు లక్షలు ఇస్తామని చెబుతున్నారని విమర్శించారు. అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇచ్చిన తర్వాతనే మీరు నియోజకవర్గంలో తిరగండని చల్లాను హెచ్చరించారు. లేకుంటే ప్రజలు మిమ్మల్ని, మీ అనుచరులను, మీ కార్యకర్తలను గ్రామాల్లో తిరగనివ్వరని, మీరు ఇవ్వకుంటే మేము అర్హులైన ప్రజలందరి తరపున ధర్నా చేసి మీ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

# దళిత బంధు అమలులో ప్రభుత్వం విఫలం

## బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్



**వరంగల్ వాయిస్, బాలసముద్రం :** బీఆర్ఎస్ పథకాలు దేశానికి ఆదర్శం అని కేసీఆర్ చెబుతున్న మాటలు ఉత్త నీటి మూటలే అని వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు, మాజీ శాసన సభ్యుడు కొండేటి శ్రీధర్ విమర్శించారు. శనివారం హనుమకొండ బాలసముద్రం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి దళిత ముఖ్యమంత్రిని చేస్తానని, దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని కేసీఆర్ మోసం చేశారన్నారు. హుజురాబాద్ ఎన్నికల సమయంలో దళితులకు దళిత బంధు కింద రూ.10లక్షలు ఇస్తామని, ఆ దళిత బంధు దళితులనే మోసం చేసే విధంగా రూపొందించిందరన్నారు. రాష్ట్రంలో 17లక్షల మంది దళితులు ఉంటే ప్రభుత్వం దళిత బంధు అమలు చేయడంలో విఫలమయ్యిందని విమర్శించారు. ఎన్నికల సందర్భంగా కేసీఆర్ మాటలు అన్ని అబద్ధాలే, రాష్ట్రంలో ఉన్న దళితులను మోసం చేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి ముందుకొచ్చిందన్నారు. ఇందులో భాగంగా దళిత బంధును పంచుకునే విధంగా చేసిందంటే ఒక్క యూనిట్‌లో ఐదుగురిని పంచుకునేలా చేసిందని విమర్శించారు. వర్ధన్నపేటలో దళిత ఎమ్మెల్యే ఉన్న దళితులకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. దళిత బంధు కింద మంజూరైన యూనిట్ను అన్ని అమ్మి పంచుకోమని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఒక్కో నియోజకవర్గానికి 1100యూనిట్లు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పటి వరకు అమలు చేయడంలో ఘోరంగా విఫలం అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్య వర్గ సభ్యులు చిటూరి అశోక్, దళిత మోర్చా కార్య వర్గ సభ్యులు బన్న ప్రభాకర్, విజయ్ కిరణ్, బల్లె విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే సుస్థిరత పాలన సాధ్యం

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇందిర



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** సోనియా గాంధీ రాహుల్ గాంధీ నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని ఎన్నికల్లో పోటీ చేసేది నేనేనని గెలిచేది నేనేనని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిరా అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే, స్టేషన్ ఘన్ పూర్ అడ్డాలో కాంగ్రెస్ పార్టీకి మళ్లీ పూర్వ వైభవం తెస్తానని నేను లోకల్ అని ఆమె తెలిపారు. కడియం శ్రీహరి పర్వతగిరి మండలానికి చెందిన వారని, ఆయనతో ఎలాంటి అభివృద్ధి జరిగేలేదని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సుభాష్ రెడ్డి లింగాల, దిలీప్ రెడ్డి నరేందర్ మేకల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోల రవి గౌడ్ గుర్రం ప్రసాద్, కవాటి భాస్కర్, కొమురవెల్లి, నీలం యువరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### భక్తులకు అన్నదానం ..

అత్యంత వైభవంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు రఘునాథపల్లి మండల కేంద్రంలో కొనసాగుతున్నాయి. స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకుడు నీలం యువరాజ్ నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులు నీలం ఐలేష్ వనమాల దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సింగపురం ఇందిరా పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఏటా 9రోజులపాటు భక్తిశ్రద్ధలతో గణేష్ దేవునికి పూజలు నిర్వహించడం సంతోషకరమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు లింగాల జగదీష్ చంద్ర రెడ్డి, లింగాల సుభాష్ చంద్ర రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, దిలీప్ రెడ్డి, నీలం కుమార్, విశాల్ మేకల, నీలం మధు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, కావాటి భాస్కర్, అల్లిబిల్లి కృష్ణ, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపిద్దాం



**వరంగల్ వాయిస్, రేగొండ :** రానున్న ఎన్నికల్లో ప్రస్తుత ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని రాయపల్లి గ్రామంలో బీఆర్ఎస్ సంక్షేమ పథకాలపై ఇంటింటికి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమ పథకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఇప్పటివరకు చేసిన అభివృద్ధి పనులను, అపరిష్కృతంగా మిగిలిపోయిన సమస్యలను సైతం తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ పార్టీ నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో మళ్లీ గెలిపించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసరి నారాయణ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు కౌడగాని మాలహాల్ రావు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దాట్ల రాజేందర్, గ్రామ ఉప సర్పంచ్ ల్యాదల్ల వీరాస్వామి, మాజీ ఉప సర్పంచ్ దాట్ల భద్రయ్య, ల్యాదల్ల బాబు, దాట్ల చేరాలు ల్యాదల్ల కుమార స్వామి, ల్యాదల్ల సంపత్,ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు సంచార వాహన వైద్య సేవలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మొబైల్ మెడికేర్ యూనిట్, హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో శనివారం పున్నేలు గ్రామం లో వృద్ధులకు ఉచిత సంచార వాహన వైద్య సేవల ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్ మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటిస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహకారంతో వయో వృద్ధులకు ఇంటి వద్దనే సేవలందించేందుకు హనుమకొండ రెడ్ క్రాస్ సంచార వైద్యశాల సేవలు అందిచడం జరుగుతుందని, ప్రతి నెల మీ గ్రామానికి వచ్చి క్యాంపు నిర్వహించి వృద్ధులకు బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా నెలకు సరిపడా మందులు అందించటం జరుగుతుందని పాలకవర్గం తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రెడ్ క్రాస్ డాక్టర్ టి.మదన్ మోహన్ రావు, జి.ఉమా, జి.శ్రీకాంత్, రెడ్ క్రాస్ సిబ్బంది జి.శివకుమార్, జి.గంగాధర్, పవన్, నర్సింహా చారి, గ్రామస్తులు, వృద్ధులు పాల్గొన్నారు.

# ముక్తార్ పాష వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ముక్తార్ పాష మూడో వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం వరంగల్ నగరంలోని రంగశాయిపేట క్రాస్ జంక్షన్‌లో ప్రజా సంఘాల నాయకులు పోస్టర్ ఆవిష్కరించారు. కామ్రేడ్ ముక్తార్ పాష గత మూడు సంవత్సరాల క్రితం కరోనా వ్యాధికి గురై మరణించారని ఆయన సంస్మరణ సభ ఖిలా వరంగల్ పెట్రోల్ పంపు రోడ్ లో ఏఎస్ఎం కాలేజ్ దగ్గర్లో ఉన్న అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ లో ఈ నెల 30 న నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఐఎఫ్ టీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి జాతీయ రాష్ట్ర నాయకులు హాజరై ప్రసంగిస్తారని, ఈ సభను జయప్రదం చేయాలని వివిధ వర్గాల ప్రజలను కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు, మానవ హక్కుల వేదిక జిల్లా నాయకుడు బండి కోటేశ్వరరావు, ఐఎఫ్ టీయూ నగర అధ్యక్షుడు బన్న నర్సింగం, ఉపాధ్యక్షులు ఎర్ర జయబాబు, ఇనుముల కృష్ణ, సాంబయ్య, హరిబాబు, అక్బర్, బండి చంద్రమౌళి, కార్మికులు పాల్గొన్నారు.

# ఆర్ఎన్టీ రోడ్డులో అన్నదానం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** స్థానిక ఆర్ఎన్టీ రోడ్డులోని వరంగల్ బులియన్ అండ్ డైమండ్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన మహా అన్నదానాన్ని గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వేలాది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఇందులో ది వరంగల్ బులియన్ జ్యువెలరీ అండ్ డైమండ్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తోట హరీష్ కోశాధికారి నార్ల సతీష్, కార్యదర్శి గార్లపాటి శ్రీనివాస్, మహేష్, గణేష్ పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే అరూరి రమేష్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధించడంతో పాటు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. శనివారం గ్రేటర్ వరంగల్ 46, 64వ డివిజన్లకు సంబంధించి మామునూరులోని హెచ్ఆర్ఎస్ గార్డెన్స్ లో నిర్వహించిన మహిళా సంఘాల వార్షిక మహాసభకు ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. మహిళా సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్న గొప్ప నాయకుడు మన ముఖ్యమంత్రి అని కొనియాడారు. మహిళా సంఘాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణాలు, పావలా వడ్డీ రుణాలను సద్వినియోగం చెసుకొని ఆర్థికంగా బలపడాలని సూచించారు. బీఆర్ఎస్ పరిపాలనలోనే రాష్ట్రంలోని మహిళలు ఆత్మగౌరవంతో జీవిస్తున్నారని తెలిపారు. చాలా కాలంగా ఎదురుచూస్తున్న వీవోఏల గౌరవ వేతనాలను పెంచి మహిళల పట్ల తన అభిమానాన్ని కేసీఆర్ చాటుకున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ రుణం తీర్చుకోలేనిదని, మహిళలు ఆత్మగౌరవంతో బతికే విధంగా చర్యలు తీసుకుంటున్న సీఎం కేసీఆర్ కు ప్రతీ ఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షురాలు లలితా యాదవ్, కార్పొరేటర్లు అరుణ -విక్టర్, అనిత -రంజిత్, మెప్మా అదికారులు రాజేష్, రమేష్, సీఓ శ్రీలత, డివిజన్ మహిళ అధ్యక్షురాలు రాణి, మహిళా సంఘాల నాయకులు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్, మహిళా మోర్చా ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ దశాబ్దాల నుంచి ఎదురు చూస్తున్న మహిళా బిల్లును నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలు చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు. మహిళకు 33 శాతం రిజర్వేషన్ల పై ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. భారత రాష్ట్రపతిగా గిరిజన మహిళ ను చేసిన ఘనత భారతీయ జనతా పార్టీ ది అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, బొమ్మ శ్రీరాం చక్రవర్తి, కర్ణకంటి మంజులా రెడ్డి, జనగామ వేణుగోపాలరావు, జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, దొంగల కొమురయ్య, ఊసకోయిల ప్రకాష్, శ్రీరామోజు శ్రీనివాస్, ఊస కోయిల కిషన్, మెట్టు అశోక్ రావు, దొంగల వేణు, ఉప్పుల కుమార్, మేకల రాజు, బండారి కరుణాకర్, అయితే సాయి, శ్వేత, బైరి మాధవి, తిరుపతమ్మ, రాజమ్మ, లక్ష్మి, రమక్క, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** మండలంలోనిమడిపల్లి గ్రామంలో వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, వర్ధనపేట శాసనసభ్యుడు అరూరి రమేష్సమక్షంలో యాదవ,వడ్డేర కాలనీలకు చెందిన 100 మందికి పైగా బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగిందని, రాబోయే ఎన్నికల్లో వర్ధన్నపేటలో మూడోసారి బీఆర్ఎస్ జెండా ఎగిరేలా ప్రతి కార్యకర్త కష్ట పడాలని కార్యకర్తని కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారి కష్టసుఖాల్లో తోడుగా ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు వల్లపు చేరాలు, బండారి బాబు, సాంబరాజు, రమేష్, రాజేందర్, రాజయ్య, మల్లేష్, ఐలయ్య, రాజయ్య, ఐలయ్య, వెంకటయ్య, మెర్గు రాజు, శ్రీధర్, శ్రీకాంత్, రాజు, సారయ్య, శాంతి కుమార్, వీరితో పాటు పలువురు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్నా



**వరంగల్ వాయిస్, వరంగల్ :** అన్ని దానాల కన్నా అన్నదానం మిన్నా అని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. నాన మీయ తోటలో బాల గణేష్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండిల్ల కనకయ్య ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల ఉత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ మరుపల్ల రవి ప్రారంభించారు. వినాయక దేవుడిని నవరాత్రులు పూజలు చేయడం వలన భక్తులు కోరుకున్న కోరికలు నెరవేరుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండిల్ల కనకయ్య, పెంట్కర్ కిషన్, మరుపల్ల గౌతమ్, అడ్డగట్ల వెంకటేష్, వంగరి సురేష్, కొండిల్ల మహేష్, కొండిల్ల ప్రశాంత్, అడ్డగట్ల చందు, నేలపోగుల సాగర్, గుడిమల్ల నిహాల్, మామిడి తరుణ్ తేజ, చరణ్ తేజ, ఎండీ అప్రోజ్ లు ఉన్నారు.

## శంకర్ లుక్‌కు స్వాగతం పలికిన పాస్టర్స్



**వరంగల్ వాయిస్, హన్మకొండ :** తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ కమిషన్ వైస్ చైర్మన్ శంకర్ లుక్ , కమిషన్ మెంబర్ దశరథ సింగ్ తో కలసి కరుణాపూర్ జ్యోతి మందిరాన్ని సందర్శించారు. శనివారం హనుమకొండలో గల సీబీసీ చర్చికి రాగా పాస్టర్స్ పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పాస్టర్ తో కలిసి సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ పరిసర ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ భూములు అన్యక్రాంతానికి గురవుతుండగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పాస్టర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రెవ మంద కుమార్, రాష్ట్ర కార్యదర్శి రెవ యం.అబ్రహం, వరంగల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు రెవ ఎన్.ప్రేమ్ కుమార్, చీఫ్ అడ్వైజర్ రెవ బి.ఏలియా, చైర్మన్ కే.జేమ్స్, పోలేపాక ఇమ్మానుయ్యేలు, రెవ యం. జోసఫ్, ప్రభాకర్, జనార్ధన్ పాస్టర్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ పాలనలోనే క్రీడలకు ప్రాధాన్యం




**వరంగల్ వాయిస్, తొర్రూరు :** సీఎం కేసీఆర్ పాలనలోనే క్రీడలకు ప్రాధాన్యం దక్కుతుందని జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్యలు అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 67వ రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలు శనివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభమయ్యాయి. 33జిల్లాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. ఈ పోటీలను జెడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్, మునిసిపల్ చైర్మన్ రామచంద్రయ్యలు ప్రారంభించారు. ఎస్ జీఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుత ఉరుకులు పరుగుల జీవితంలో క్రీడలతో మానసిక, శారీరక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై దృష్టి సారించి దేశం గర్వించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడాపోటీల్లో గెలుపు, ఓటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలి తప్ప ఓడినవారు నిరుత్సాహ పడకుండా మరో గెలుపునకు ప్రయత్నించాలని సూచించారు. యువత క్రీడా స్ఫూర్తిని పెంచుకొని సరైన మార్గంలో నడవాలన్నారు. ఆట స్థలాలు లేక క్రీడలు కనుమరుగవుతున్న తరుణంలో సీఎం కేసీఆర్ గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయించారని, దాంతో క్రీడాకారులు ప్రాక్టీస్ చేసుకునే అవకాశం కలిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో మెరిట్ ఉన్న వారికి స్పోర్ట్స్ కోటాలో ప్రాధాన్యం ఇస్తుండడంతో నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయన్నారు. ప్రస్తుతం రెజ్లింగ్‌గా చెప్పుకుంటున్న కుస్తీ పోటీలకు పల్లెల్లో విశేష ఆదరణ ఉందని, ప్రసుత్తం ఎన్ని కొత్తకొత్త ఆటలు పుట్టుకొచ్చినప్పటికీ పల్లె ప్రజలకు కుస్తీ పోటీలపై ఉన్న మక్కువ మాత్రం తగ్గలేదన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ భూసాని రాము, షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చెడుపల్లి ఐలయ్య,పేట అధ్యక్షుడు కొమ్ము రాజేందర్, కార్యదర్శి విజయ్ చందర్, హెచ్ఎం జె.లక్ష్మీనారాయణ, టోర్నమెంట్ అబ్జర్వర్ కట్ట శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రవీణ్ రెడ్డి, నాగయ్య, సతీష్, రాజేందర్, రవికుమార్, భిక్షపతి, కొమ్ము శంకర్, విజయ్, చందర్, సునీల్ ,వీరభద్రం, నాగేశ్వర్, రమ, జ్యోతి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## సబ్బండ కులాల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు కు చెందిన పోలేపల్లి రమేష్ ఇటీవల రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బంధు పథకానికి దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం అర్హుడుగా గుర్తించి బీసీ బంధు పథకం లక్ష రూపాయల చెక్కును విడుదల చేయగా శనివారం రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ మెంబర్ రామసహాయ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి రమేష్ కు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ సబ్బండ కులాల సంక్షేమం కేవలం బీఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని పేర్కొంటూ చేతి వృత్తుల అభివృద్ధి కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ బంధు పథకాన్ని ప్రవేశపెట్టి బీసీలను ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా మధ్యతరగతి బీసీ కుటుంబాలు కొంతవరకు ఆర్థికపరమైన ఇబ్బందుల నుంచి ఉపశమనం పొందటానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేర్పుల ఆమని ఐలయ్య, ఉప సర్పంచ్ రామలింగం, మాజీ ఉప సర్పంచ్ రావుల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ పార్టీనాయకులు అనిల్ రెడ్డి, రెడ్యా, కిషన్, సోమేశ్, రవి, చందు పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ సినిమా
శనివారం 23, సెప్టెంబర్ 2023


## చంద్రముఖి -2

# ట్రైలర్ వచ్చేసింది



చంద్రముఖి సినిమాకున్న ఫాలోయింగ్ అంతా ఇంతా కాదు. ఇప్పటికీ ఈ సినిమా చూస్తుంటే వెన్నులో వణుకు పుడుతుంది. అలాంటి సినిమాకు సీక్వెల తెరకెక్కుతుందంటే ఆడియెన్స్ ఏ రేంజ్‌లో అంచనాలు పెట్టుకుంటారో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. పైగా దెయ్యాలకు శరీరాన్ని అప్పుగా ఇచ్చే లారెన్స్.. ఇందులో హీరోగా చేస్తుండటంతో జనాల్లో కాస్త క్యూరియాసిటీ పెరిగింది. ఇక తమిళంతో పాటు తెలుగులోనూ ఈ సినిమాను సెప్టెంబర్ 28న గ్రాండ్ లెవల్లో రిలీజ్ చేస్తుండగా.. టాలీవుడ్‌లో పెద్ద ఎత్తున ప్రీ రిలీజ్ వేడుకను ప్లాన్ చేశారు. ఇదిలా ఉంటే ఈ సినిమా నుంచి మేకర్స్ మరో సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. రెండు వారాల కిందట ఈ సినిమా నుంచి ట్రైలర్ విడుదల కాగా అది ప్రేక్షకులను కొసమెరుపు కూడా ఆకట్టుకోలేకపోయింది. దానికి తోడు ట్రోలర్ రాయుళ్లకు కావాల్సిన స్టఫ్ అంతా ట్రైలర్‌లోనే కనిపించింది. ఇక కథ కూడా ఏ మాత్రం మార్చినట్లు లేదు. అదే కథను 4కేలో చూపించబోతున్న ఫీలింగ్ కలుగుతుంది. అయితే ఈ మూవీపై ఉన్న నెగిటివ్ బజ్‌ను పోగొట్టడానికి ఈ మూవీ నుంచి కొత్త ట్రైలం విడుదల కానుంది. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియాలో తెలిపారు. ఈ కొత్త ట్రైలర్‌ను ఈరోజు సాయంత్రం 5 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇదిలా ఉంటే చంద్రముఖి 2 బజ్ అంతా సెకండ్ ట్రైలర్ పైనే డిపెండ్ అయ్యిందేమో అని ఆడియన్స్ భావిస్తున్నారు.

## స్క్విడ్ గేమ్ సెకండ్ సీజన్ ..

ఓటీటీలలో వెబ్ సిరీస్‌లు చూసేవారికి పరిచయం అక్కర్లేని లేని సిరీస్ స్క్విడ్ గేమ్. ఓటీటీల మీద కొద్దిగా అవగాహన ఉన్నవారు కూడా దీని పేరు ఎక్కడో ఒక చోట వినే ఉంటారు. మనీ హెయిస్ట్, స్ట్రేంజర్ థింగ్స్, గేమ్ ఆఫ్ థ్రోన్స్, బ్రేకింగ్ బ్యాడ్ వంటి ఫాలోయింగ్ ఈ సిరీస్‌కు కూడా ఉంది. 2021 నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమ్ అయిన ఈ వెబ్ సిరీస్ చాలా పెద్ద హిట్టయింది. రిలీజ్ అయిన కేవలం 28 రోజుల్లో ఈ సిరీస్‌ను ప్రపంచ వ్యాప్తంగా 11 కోట్ల మంది నెట్‌ఫ్లిక్స్ యూజర్లు చూశారు. ఇక ఈ సిరీస్‌లో వయొలెన్స్ ఎక్కువ ఉన్నప్పటికీ ప్రే క్షకులకు బాగానే చేరువైంది.
కాగా..ప్రస్తుతం స్క్విడ్ గేమ్‌కు సెకండ్ సీజన్ రెడీ అవుతోంది. అయితే, తాజాగా ఈ సెకండ్ సీజన్‌కు సం బంధించిన అప్‌డేట్‌ను మేకర్స్ ప్రకటించారు. స్క్విడ్ గేమ్: ది ఛాలెంజ్ అనే పేరుతో రానున్న ఈ సెకండ్ సీజన్‌కు సంబంధించి మేకర్స్ టీజర్ విడుదల చేశారు. ఈ టీజర్‌లో వి4.56 మిలియన్ల ప్రైజ్ మనీ కోసం 456 మంది రియల్ పీపుల్ పోటీ పడుతున్నట్లు టీజర్ చూపిస్తుంది. నవంబర్ 22 నుంచి ఈ సిరీస్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్నట్లు తెలిపారు.






## నయానతారకు ప్రాధాన్యత లేదా..?



వెయ్యి కోట్ల మార్క్‌కు అతి చేరువలో ఉంది జవాన్ సినిమా. ఇప్పటికే రూ.950 కోట్లు కొల్లగొట్టిన ఈ సినిమా ఈ వీకెండ్ పూర్తయ్యేలోపు వెయ్యి కోట్ల మార్క్ టచ్ చేస్తుంది. అదే జరిగితే ఒకే ఏడాదిలో రెండు సార్లు రూ.1000 కోట్లు కొల్లగొట్టిన హీరోగా షారుఖ్ పేరిట సరికొత్త రికార్డును క్రియేట్ అవుతుంది. ఇక ఈ సినిమాకు కలెక్షన్‌లు ఏ స్థాయిలో ఉన్నాయో.. కొన్ని రూమర్స్ కూడా చుట్టుముడుతున్నాయి. మరీ ముఖ్యంగా నయనతార.. అట్లీపై చాలా కోపంగా ఉందని, జవాన్‌లో దీపికా క్యారెక్టర్‌ను హైలెట్ చేశాడని, తన స్క్రీన్ టైమ్ దీపిక కంటే ఎక్కువగానే ఉన్నా.. మార్కులు మాత్రం దీపికాకే పడ్డాయని ఆగ్రహంతో ఊగిపోతున్నట్లు తమిళ మీడియాలు రాసుకొచ్చాయి. అయితే అందులో ఎలాంటి నిజం లేదని నయన్ కూడా క్లారిటీ ఇచ్చింది. నిజానికి ఈ సినిమాలో ఇద్దరి క్యారెక్టర్స్ దేనికదే స్పెషల్. ఓ వైపు దేశ ద్రోహి అంటూ భర్తపై వేసిన నిందను కొడుకు తుడిచేస్తాడంటూ వీరుడి లక్షణాలను భోదించే తల్లిగా దీపికా.. మరోవైపు సింగిల్ పేరెంట్ క్యారెక్టర్‌లో నయన్ ఇద్దరి పాత్రలు వేటికవే సినిమాలో కీలకంగా నిలిచాయి.



# ఊహకందని రేంజ్‌లో .. 157

## రంగంలోకి బింబిసార దర్శకుడు..



ఆచార్యనే అనుకుంటే.. అంత కంటే పెద్ద ఫ్లాప్ వెంచర్‌గా భోళా శంకర్ నిలిచింది. ఈ సినిమా కొట్టిన దెబ్బతో చిత్రయూనిట్ మొత్తం అండర్ గ్రౌండ్‌కు వెళ్లిపోయారు. రిలీజ్ ముందు వరకు ప్రమోషన్‌లతో హడావిడి చేసిన మేకర్స్ రిలీజ్ తర్వాత సైలెంట్ అయిపోయారు. ఇక ఈ సినిమా రిజల్ట్ తర్వాత మెగా ఫ్యాన్స్ బాధ అంతా ఇంతా కాదు. నిజానికి ముందు నుంచి ఈ సినిమాపై పెద్దగా ఎక్స్‌పెక్టేషన్స్ లేవు. అయితే కథ పరంగా చూసుకుంటే మంచి కమర్షియల్ సినిమానే. కానీ దర్శకుడు మెహర్ రమేష్ తన టేకింగ్‌తో కొంచెం కూడా ఆకట్టుకోలేకపోయాడు. ఇక ఇప్పుడు చిరుకు ఒక మంచి హిట్టు కావాలి. అది కూడా ఆశా మాశీ హిట్టు కాదు. కొడితే భోళాకు విమర్శలు చేసిన వారే.. ఈ సినిమాకు చప్పట్లు కొట్టేలా. దాని కోసం చిరు గట్టిగా ఆలోచించి బింబిసార దర్శకుడిని రంగంలోకి దింపాడు. బింబిసార తర్వాత దాని సీక్వెల్‌ను తెరకెక్కించాలని ముందుగా ప్లాన్ చేసుకున్న వశిష్ట అనుకోని విధంగా చిరు సినిమాను పట్టాలెక్కించాడు. టైటిల్ పోస్టర్‌తోనే సినిమాపై తిరుగులేని అంచనాలు నెలకొల్పాయి. పంచభూతాలను ఏకం చేసే ఓ కాలచక్రాన్ని పోస్టర్‌లో చూపిస్తూ మంచి ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేశారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మేజర్ అప్‌డేట్‌ను డైరెక్టర్ వశిష్ఠ వెల్లడించాడు. ఇందులో చిరు వయసు మళ్లిన పాత్రలో కనిపించనున్నాడట. అంటే ప్రస్తుతం చిరంజీవి ఏజ్‌కు తగ్గ రోల్ చేయనున్నాడు. విక్రమ్‌లో కమల్, జైలర్‌లో రజనీలా వయసుకు తగ్గ పాత్రలో కనిపించనున్నట్లు తెలిపాడు. ఈ సినిమాలో హీరోయిన్లు ఉంటారు కానీ రొమాన్స్ ఉండదని, ఇదొక ఫాంటసీ సినిమా.. ఆ జానర్‌కు తగ్గట్లే సినిమా నడుస్తుందని వశిష్ఠ తెలిపాడు. అంతేకాకుండా వశిష్ట తన చిన్నతనంలో జగదేక వీరుడు అతిలోక సుందరి సినిమా చూసి ఎంతగానో ఎంజాయ్ చేశానని, అప్పటి పిల్లలకు అదొక మధుర జ్ఞాపకమని చెప్పాడు. అదే విధంగా ఇప్పటి పిల్లలు కూడా ఈ సినిమాలో చిరును చూసి ఎంజాయ్ చేసేలా ఉంటుందని మళ్లిడి వశిష్ఠ చెప్పుకొచ్చాడు. వశిష్ఠ అప్‌డేట్‌తో కేవలం మెగా ఫ్యాన్సే కాదు సగటు ఆడియెన్స్‌లో సైతం అమితాసక్తి నెలకొంది. ఇక ఈ సినిమాలో ముగ్గురు హీరోయిన్‌లు ఉండబోతున్నట్లు టాక్.. అందులో ఐశ్వర్య రాయ్, అనుష్క, మృనాళ్ తాకూర్ పేర్లు వినిపిస్తున్నాయి. యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ భారీ పాన్ ఇండియా సినిమాకు అస్కార్ గ్రహిత ఎమ్.ఎమ్ కీరవాణి సంగీతం అందించనున్నాడు.

# వేముల సత్యమూర్తికి కోటిరెడ్డి అవార్డు

## శుంభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ కరీమాబాద్ ప్రాంతానికి చెందిన శ్రీ సత్యసాయి ఇన్ ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేటు లిమిటెడ్ చైర్మన్,స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ వేముల సత్యమూర్తికి ప్రముఖ ఇంజనీర్ గుర్రం కోటిరెడ్డి మెమోరియల్ ఉత్తమ కాంట్రాక్టర్ అవార్డును ప్రదానం చేశారు. హైదరాబాద్ లోని ది ఇన్ స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ ఇంజినీర్ గుర్రం కోటిరెడ్డి మెమోరియల్ 2023 సంవత్సరానికి గాను అవార్డులను శుక్రవారం రాత్రి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్ స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ సంస్థ చైర్మన్ బి.బ్రహ్మారెడ్డి, టి.విజయ్ కరణ్ రెడ్డి, వెంకట సబ్బయ్యలు హజరయ్యారు. కరీమాబాద్ కు చెందిన వేముల రాజలింగం-కనకలక్ష్మి దంపతులకు 1956 జూలై 6న వేముల సత్యమూర్తి జన్మించారు. వేముల సత్యమూర్తికి 17వ ఏటనే హుజురాబాద్ ప్రాంతానికి చెందిన ఉమతో వివాహం జరిగింది. వీరికి వాణి, వీణ అనే ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు వేముల రంజిత్ జన్మించారు. కూతుర్లు, అల్లుండ్లు సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు కాగా కుమారుడు వేముల రంజిత్ ఆస్ట్రేలియాలో మాస్టర్స్ ఉన్నత చదువులు అభ్యసించారు. ప్రస్తుతం శ్రీసత్యసాయి ఇన్ ఫ్రాస్టక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి డైరెక్టర్ గా కొనసాగుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ కెబినెట్ మంత్రి, స్వర్గీయ దాస్యం ప్రణయ్ భాస్కర్ కూతురు అపూర్వతో రంజిత్ వివాహం జరిగింది. వేముల సత్యమూర్తి నాలుగు దశాబ్దాలుగా ఆయన బావ విశ్రాంతి చీఫ్ ఇంజినీర్ శ్రీరామ్ రామ్మూర్తి ప్రోత్సాహంతో కాంట్రాక్టు రంగాన్ని ఎంచుకొని పని చేస్తున్నారు. తెలంగాణ ప్రాంతంలోని రైతాంగానికి దోహదపడే సాగునీటి ప్రాజెక్టులను ఎంచుకొని తెలంగాణ రాష్ట్రం అవిర్భావానికి ముందు, తర్వాత శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్, చొక్కాకావు, దేవాదుల, జేసీఆర్ గ్లీస్ దేవాదుల, పాలమూరు, రంగారెడ్డి జిల్లా ఎత్తిపోతల పథకాలు, యశ్వంత్ పూర్ వాగు వద్ద బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, సూర్యాపేట దగ్గర ఎస్ఆర్ఎస్పీ స్టేజి టు, వట్టెం రిజర్వాయర్, కాళేశ్వరం ప్రాజెక్ట్ 13ప్యాకేజీ వంటి అనేక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పనులను వేముల సత్యమూర్తి పూర్తి చేశారు. 2005-2007 సంవత్సరంలో వరంగల్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, 2013-2015 మధ్య కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ గా పనిచేశారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్స్ గవర్నింగ్ బోర్డ్ మెంబర్‌గా పనిచేశారు. కాంట్రాక్టు వృత్తినే పరమావధిగా భావించి అత్యంత శ్రద్దతో పనిచేస్తున్నస్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ వేముల సత్యమూర్తికి ఉత్తమ కాంట్రాక్టర్ అవార్డ్ రావడం పట్ల వర్ధన్నపేట మాజీ శాసన సభ్యుడు వన్నాల శ్రీరాములు, ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యుడు దాస్యం వినయ్ భాస్కర్, వరంగల్ జిల్లా పరిషత్ పూర్వ చైర్మన్ సాంబారి సమ్మారావు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, శ్రీవెంకటేశ్వర కన్ స్ట్రక్షన్స్ మేనేజింగ్ పార్టనర్స్ మాదిరెడ్డి రవీందర్ రెడ్డి, కట్కూరి దేవేందర్ రెడ్డి, తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి, ఐజేయూ జాతీయ కౌన్సిల్ ఫార్మర్ మెంబర్ వేముల సదానందం నేత, బిల్డర్ బాల్నే శరత్ బాబు, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# పోలీసు లాఠీలతో ఉద్యమాలను అణిచివేయలేరు

## విద్యార్థులను కొట్టే హక్కు సీపీ రంగనాథ్‌కు ఎవరిచ్చారు

### ఆకునూరి మురళి




**వరంగల్ వాయిస్, కేయూ :** పీహెచ్‌డీ ఫలితాల్లో జరిగిన అవినీతిపైన ప్రశ్నించిన విద్యార్థుల కొట్టించిన వీసీ తాటికొండ రమేష్ బేషరతుగా విద్యార్థులకు క్షమాపణ చెప్పి పదవీకి రాజీనామా చేసి వెళ్లాలని తెలంగాణ ప్రభుత్వ విద్య పరిరక్షణ కన్వీనర్, ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి డిమాండ్ చేశారు. శనివారం యూనివర్సిటీలో గాయపడిన విద్యార్థులు చేస్తున్న దీక్ష లో మురళి పాల్గొని మద్దతూ పలికి మాట్లాడుతూ నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసింది విద్యార్థులేనని, నేడు ప్రభుత్వ యూనివర్సిటీలను ప్రభుత్వ విద్యను కాపాడుకోవాల్సింది విద్యార్థులే అని అన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసి పల్లా రాజేశ్వర్ రెడ్డి, మల్లా రెడ్డిలు బాగుపడడం కోసం కేసీఆర్ చేస్తున్న దౌర్భగ్య పనులు సమాజం అంత గమనిస్తుందన్నారు. అవినీతి అక్రమాల పైన ప్రశ్నిస్తున్న వారిని ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు, అణిచివేతలకు గురిచేసినా, ఏదో ఒక రోజు ప్రజలు, విద్యార్థులు గట్టిగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తెలంగాణ రాష్టంలో 14 యూనివర్సిటీలు ఎలా ఉన్నాయి. తనకు భజన చేస్తూ విద్య దోపిడీ చేస్తూ ప్రభుత్వాలను నడిపే స్థాయికి వచ్చిన పల్లా, మల్లారెడ్డి యూనివర్సిటీలు ఎలా ఉన్నాయో కేసీఆర్ కు కనబడట్లేదా ప్రశ్నించారు. విద్యార్థులు చేస్తున్న పోరాటం న్యాయమైనదిని, దీనికి అందరూ సంపూర్ణంగా మద్దతు తెలిపి యూనివర్సిటీలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. అనంతరం తెలంగాణ క్రాంతి దళ్ అధ్యక్షుడు డా.సంఘంరెడ్డి పృథ్వీ రాజ్ మాట్లాడుతూ ప్రశ్నించిన విద్యార్థుల పైన పాశవికంగా పోలీసుల చేత దాడి చేయించింది కేయూ వీసీనా, లేక పల్లా రాజేశ్వర్ రెడ్డినా అని ఎద్దేవా చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ రావుల కృష్ణ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ వీసీ రమేష్నిరంకుశ పాలన చేస్తూ ఒంటెద్దు పోకడకు పోతున్నారని మండిపడ్డారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి అవినీతి వీసీ, రిజిస్ట్రార్లను తప్పించి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. లేని పక్షంలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థుల ఉద్యమ పోరాటంతో ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కూడా విద్యార్థులు సిద్ధం కావాలని అన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీల పరిరక్షణ కోసం మేధావులు, విద్యావంతులు, విద్యార్థులు, ప్రతిపక్షాలు ఒక్కటిగా ఉద్యమాన్ని ఉధృతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిటైడ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, వినాయక రెడ్డి, పద్మజ, యాదగిరి చార్యులు, డా.సురేష్ గౌడ్ మాట్లాడారు. దీక్షలలో ఉన్న విద్యార్థులు అంబలా కిరణ్, మాచర్ల రాంబాబు, ఆరేగంటి నాగరాజు, మట్టెడ కుమార్, బొట్ల మనోహర్, ఎండీ పాష, రాకేష్, కృష్ణన్, ప్రశాంత్,విజయ్, నాగరాజు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జాక్ నేతలు, కేయూ జాక్ చైర్మన్ తిరుపతి యాదవ్, విజయ్ కన్నా, మేడ రంజిత్, రాజు నాయక్, బి.నర్సింహరావు, మొగిలి, వెంకట్ రెడ్డి, నిమ్మల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ చోరీ

## 50తులాల బంగారం అపహరణ



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** తాళం వేసి ఉన్న ఇంటిపై కన్నేసిన దుండగులు ఇంట్లోకి చొరబడి బంగారం, వెండితో పాటు నగదును అపహరించుకుపోయారు. ఈ ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తకొండ గ్రామంలో జరిగింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామానికి చెందిన మంచాల వెంకటేశ్వర్లు అనారోగ్యంతో ఈ నెల 12న హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వెళ్లారు. ఇదే అదునుగా భావించిన దుండగులు అర్ధరాత్రి తాళం వేసి ఉన్న ఇంట్లో ఉన్న బెడ్ రూమ్ లోకి చొరబడి బీరువాలో ఉన్న 50తులాల బంగారం, 2కేజీల వెండితో పాటు రూ.20 వేల నగదును అపహరించుకుపోయారు. శుక్రవారం రాత్రి ఇంటి వద్దకు వచ్చేసరికి ఇంటి తాళం పగలగొట్టి ఉండడంతో దొంగతనం జరిగిందని నిర్ధారించుకున్న కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి కాజీపేట ఏసీపీ డేవిడ్ రాజు, సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సైలు సాయిబాబు, వెంకటేశ్వర్లు చేరుకొని సమీప ప్రాంతాలను పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు క్లూస్ టీం తో దర్యాప్తు చేస్తున్నారు.

# బల్దియా అధికారులు, కార్పొరేటర్లు, కాంట్రాక్టర్లతో ఎమ్మెల్యే అరూరి రమేష్ సమీక్ష

**వరంగల్ వాయిస్, వరంగల్ :** అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో అలసత్వం వహించకుండా వెంటనే పనులు పూర్తి చేయాలని బల్దియా అధికారులు, కార్పొరేటర్లు, కాంట్రాక్టర్లను బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆదేశించారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని 13డివిజన్లలో అభివృద్ధి పురోగతి పై కూడా కాన్ఫరెన్స్ హాల్లో నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ లతో కలిసి ఎమ్మెల్యే అరూరి రమేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్లలో చేపట్టిన అభివృద్ధి పనులను వెను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. పనులు పూర్తి చేయడంలో జాప్యం చేస్తే ఉపేక్షించెది లేదని స్పష్టం చేశారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ నెలాఖరు వరకు చేపట్టిన పనులను పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ ఈఈ లు రాజయ్య, శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ ఈఈ రాజ్ కుమార్, మున్సిపల్ డీఈలు, ఏఈలు, వర్క్ ఇన్ స్పెక్టర్లులు, కార్పొరటర్లు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ఆరోపణలు చేస్తే చర్యలు తప్పవు

## వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ఆరోపణలు చేస్తే వారిపై చట్టపరమైన తీసుకోబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు. ఎవరైన వ్యక్తులుగాని, సంస్థలు గానీ, ఎవరిపైన గానీ తప్పుడు ఆరోపణలకు చేసిన అలాగే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వాట్సాప్, ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్ స్టాగ్రాం, యూట్యూబ్ లాంటి సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకోని తప్పుడు పోస్టులు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఆరోపణలకు పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు చేయడంతో పాటు సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ఆరోపణలు చేసేందుకుగాను వినియోగించిన కంప్యూటర్లు, ల్యాప్ టాప్ లు, హార్డ్ డిస్క్ లు, సెల్ ఫోన్లు, ట్యాబ్లతో పాటు ఇతర ఎలక్ట్రానిక్స్ పరికరాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు సాక్ష్యాల సేకరణ, దర్యాప్తులో భాగంగా వీటిని ఫోరెన్సిక్ ల్యాబ్ కు తరలిస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు.

# గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేసిన హైకోర్టు

**వరంగల్ వాయిస్, హైదరాబాద్:** ఈ ఏడాది జూన్ 11న నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను హైకోర్టు రద్దుచేసింది. పరీక్షను మళ్లీ నిర్వహించాలని టీఎస్‌పీఎస్సీని ఆదేశించింది. మొత్తం 503 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం జూన్ 11న నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 2.32 లక్షల మందికి పైగా అభ్యర్థులు హాజరయ్యారు. అయితే పరీక్షలో బయోమెట్రిక్ వివరాలు తీసుకోలేదని, హాల్ టికెట్ నంబర్ లేకుండా ఓఎంఆర్ షీట్లు ఇచ్చారని పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. పరీక్షను రద్దు చేయాలని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అభ్యర్థుల పిటిషన్లను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం పరీక్షను రద్దుచేస్తూ తీర్పు వెలువరించింది. పరీక్షను మళ్లీ నిర్వహించాలని నిర్వహణా సంస్థను ఆదేశించింది. అయితే హైకోర్టు తీర్పుపై టీఎస్‌పీఎస్సీ డివిజన్ బెంచ్‌కు వెళ్లనున్నట్లు తెలుస్తున్నది. పేపర్ లీకేజీ కారణంగా గ్రూప్-1 పరీక్ష ఓసారి రద్దయిన విషయం తెలిసిందే.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com